# గెలిపించండి.. సేవ చేస్తా

- 'ఉప్పల్' అభివృద్ధికి కృషి
- పార్టీ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు, తదితరులు

చర్లపల్లి, అక్టోబర్ 7 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం సిరీ గార్డెన్‌లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ విస్తృత స్థాయి సమావేశం, ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాల ఆధారంగా తనకు పార్టీ టికెట్ లభించిందని, ప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అత్యధిక మెజారిటీతో పార్టీని గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని, నియోజకవర్గ పరిధిలో వంద పడకల వైద్యశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం తోపాటు జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నాయకులు, కార్య కర్తలు రెండు నెలల పాటు పనిచేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు మీకు సేవచేసి.. అన్ని రంగాల్లో 'ఉప్పల్'ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలగాన్ని చాటేందుకే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామని, చర్లపల్లి డివిజన్ నుంచి పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ అందిస్తామని ఆమె తెలిపారు. అనంతరం పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, కొత్త రామారావు, నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, పండాల శివకుమార్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, కనకరాజుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, గిరిబాబు, హరినాథ్, హనుమంత్‌నాయక్, నరేశ్, జంపాల్‌రెడ్డి, భానుచందర్, వెంకట్‌రెడ్డి, సత్తెమ్మ, పుష్పలతతో పాటు కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం..



ఉస్మానియా యూనివర్సిటీ క్యాంప్ నంబర్ 3 ఉన్న ఎండీ దావుద్ గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి నగదు సహాయం అందించారు. శనివారం ఈ డబ్బును పార్టీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీ చారి, సోమిరెడ్డి అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఉపేందర్, యకాంత్‌రావు, రవీందర్‌రెడ్డి, రవి, హరీశ్, శ్రీను, కాలనీవాసులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, అక్టోబర్ 7



ప్రమాదంలో గాయపడి ఇబ్బంది పడుతున్న ఉప్పల్ డివిజన్ చర్చి కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాసాల జ్యోతి భర్త రాయప్పకు బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి నగదు సహాయం ప్రకటించారు. ఈ మేరకు ట్రస్టు సభ్యులు ఆకుల మహేందర్ చేతుల మీదుగా శనివారం ఆ డబ్బును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుకర్‌రెడ్డి, చెన్నారావు, నాగేశ్వర్‌రావు, పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, అక్టోబర్ 7

## దసరాకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు

### కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్



చర్లపల్లి, అక్టోబర్ 7 : దసరా పండుగ సందర్భంగా టీఎస్ఆర్టీసీ కుషాయిగూడ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలకు బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నామని కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకు ఈ నెల 13నుంచి 25 వరకు బస్సు సర్వీసులు నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీ నుంచి 30నుంచి 40మంది ప్రయాణికులు ఒకే ప్రాంతానికి బయలుదేరే వారు ఉంటే.. ఆ కాలనీ వద్దకు బస్సు సర్వీసును పంపించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రయాణికులు కోరిన చోటకు బస్సులను పంపిస్తామని, దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9959226145, 8333975940లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## నేడు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

కాప్రా, అక్టోబర్ 7: కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఉంటుందని కార్పొరేటర్ స్వర్ణరాజు తెలిపారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్న ఈ సమావేశం ఎల్లారెడ్డిగూడ మల్లారెడ్డి గార్డెన్‌లో జరుగుతుందని, డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి : ఎమ్మెల్యే



మల్లాపూర్, అక్టోబర్ 7 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డినగర్‌లో ఎమ్మెల్యే ఫండ్‌లో భాగంగా సుమారు రూ.34లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని డివిజన్‌లలో లక్షలాది నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



నాచారం డివిజన్‌కు చెందిన కారు డ్రైవర్ రాము.. వెన్నుపూసకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్‌కమిటీ మెంబర్ శాంతి సాయిజెన్ శేఖర్ శనివారం బాధితుడిని పరామర్శించారు. కొద్దిరోజుల క్రితమే భార్య మరణించడం, ఇద్దరు కుమారులు రోహిత్, రాహుల్ పనిచేస్తే గానీ ఇల్లు గడవని పరిస్థితి గమనించి.. నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చి, రూ.పదివేల ఆర్థికసహాయం అందజేశారు. బీఆర్ఎస్ నేతలు సాయిజెన్ శేఖర్, మహేశ్, శంకర్, శివ, దత్తు, బొడ్డు శివ, అంజన్న, కుమార్, చింటు, అనిల్ పాల్గొన్నారు.

– కాప్రా, అక్టోబర్ 7



చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత

## కాలనీల అభివృద్ధే లక్ష్యం

### ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

### చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఉప్పల్‌లో ఓపెన్‌జిమ్ ప్రారంభం

ఉప్పల్, అక్టోబర్ 7 : ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీల్లో సకల వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా తగిన ప్రణాళికతో ముందుకు సాగుతుందన్నారు. కాలనీల్లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల కోసం పనిచేసేవారికి తప్పక ప్రజల మద్దతు ఉంటుందన్నారు. అన్నివర్గాలకు ప్రగతి ఫలాలు అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గంలోని కాలనీల్లో సమస్యలను గుర్తించి, తగిన నిధులు తీసుకుని వచ్చామన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు, ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అందించామన్నారు. డివిజన్ల వారీగా అభివృద్ధికి నిధులు అందించామని, నియోజకవర్గ నిధుల నుంచి ప్రధాన సమస్యలతోపాటు, పాఠశాలల అభ్యున్నతికి చేయూతనందించామన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్‌రెడ్డి, జగన్, నారాయణరెడ్డి, పండ్ల కిషన్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

**సాయిరాంకాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభం**

ఉప్పల్‌లోని సాయిరాంకాలనీలో ఓపెన్‌జిమ్‌ను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్కు సుధాకర్, నేతలు పాల్గొన్నారు.

## పశువులకు సంపు నిర్మాణం చేపట్టాలని వినతి..

రామంతాపూర్, అక్టోబర్ 7 : రామంతాపూర్ చిన్న చెరువులో పశువులు తాగే నీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని రామంతాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు బాలయ్యయాదవ్, తదితరులు కోరారు. ఈ మేరకు వారు శనివారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఉన్న సంపు కూలిపోయిందని.. కొత్త సంపు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రాములు యాదవ్, అంజయ్య యాదవ్, రవీందర్ యాదవ్, నర్సింహాయాదవ్, అశోక్ యాదవ్, రఘుయాదవ్, శ్రీనివాస్ యాదవ్, శివకుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Dated: 06-10-2023

The General Public are hereby informed that my client Smt.B .Manjula, W/o. Late B.Prabhakar, Aged about 45 years, Occ: Housewife, R/o. H.No. 9-87, Bharath Nagar, Uppal, Hyderabad (Aadhar No. 5390 8725 8133) was in the custody of the original Registered Documents in respect of Plot No. 1430, admeasuring 244 Sq.yards or 203.98 Sq.mtrs., in Sy.Nos. 12 & 14, situated at PARVATHAPUR Village, Now Medipally Mandal (Erstwhile Ghatkesar Mandal), Medchal-Malkajgiri District (Erstwhile Ranga Reddy District) with the boundaries NORTH: Plot No. 1431, SOUTH: 40 Feet Wide Road, EAST: Owner's Land, WEST: 30' Feet Wide Road (which stands on the Name of My client and her Sister Namely Smt. A.Swaroopa) and on 04-10-2023 while she was proceeding to thier Plot on her bike (Scooty) from her house and when she reached near to her Plot she was lost the said Link documents i.e., (1) Original Registered Sale Deed No. 5512/2007, Dated 18-05-2007 and (2) Original Registered Sale Deed bearing document No. 5513/2007, Dated 18-05-2007 from the Plastic Cover Bag and to that effect My client also taking steps to lodge complaint before police officials through meeseva.

If any person or person(s) who came across the custody of the above said Original Registered Documents i.e., (1) Original Registered Sale Deed No. 5512/2007, Dated 18-05-2007 and (2) Original Registered Sale Deed bearing document No. 5513/2007, Dated 18-05-2007 be pleased to hand-over to the undersigned or to my client.

Sd/- **YAMA PRABHU RAJ,** Advocate
H.No. 2-26/1, Saptagiri Colony, R-11,
Narapally, M.M. District-500 088,
**Ph.No. 95429 94413.**